క్లుప్తంగా

డీసీపీ కోటయ్య బదిలీ

నెహ్రూనగర్: నగరపాలక సంస్థ టౌన్‌ప్లానింగ్ సెక్షన్‌లో డెప్యూటీ సిటీ ప్లానర్‌గా పనిచేస్తున్న జి.కోటయ్య రాజమహేంద్రవరం (రుఢా)కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో రాజమహేంద్రవరం ప్లానింగ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న ఎన్.శ్రీనివాస్‌ను గుంటూరు డెప్యూటీ సిటీ ప్లానర్‌గా, పశ్చిమ ఏఈఆర్వోగా నియమిస్తూ మున్సిపల్ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వై.శ్రీలక్ష్మి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

జీజీహెచ్‌లో ఆకస్మికంగా తనిఖీలు

గుంటూరు మెడికల్: గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆస్పత్రిలో సోమవారం అర్ధరాత్రి పలు వార్డులను సూపరింటెండెంట్ డాక్టర్ ఏకుల కిరణ్ కుమార్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలో వైద్య సిబ్బంది నిర్లక్ష్యంగా ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతాయుతంగా పని చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని క్లాస్ తీసుకున్నారు. గర్భిణుల వార్డులో మగవారు ఉండటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలు ఉన్న వార్డులో మగవారిని ఎందుకు లోపలకు పంపించారంటూ సెక్యూరిటీ సిబ్బందిపై మండిపడ్డారు. లైంగిక వేధింపులకు గురై చికిత్స పొందుతున్న మూడేళ్ల చిన్నారిని పరామర్శించారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు.

జ్యోతిబాబుపై చర్యలు

జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి ఆదేశాల మేరకు ఆస్పత్రిలో జూనియర్ అసిస్టెంట్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న మద్దు ప్రేమజ్యోతి బాబుపై కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశామని సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్ చెప్పారు.

కేంద్ర బడ్జెట్‌పై చర్చ

లక్ష్మీపురం: ఆర్థిక మంత్రులు ఎన్ని కసరత్తులు చేసినా పేద మధ్యతరగతి వర్గాలకు ఊరట లభించే విధంగా బడ్జెట్‌లు ఉండటం లేదని అధ్యాపకులు సి.సుబ్బారెడ్డి అన్నారు. స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన బడ్జెట్ చర్చపై కార్యక్రమంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్.వి.సింగరయ్య ప్రసంగించారు.

కారు తగలబెట్టిన గుర్తుతెలియని వ్యక్తులు

గుంటూరుఈస్ట్: గుర్తుతెలియని వ్యక్తులు ఇంటి ముందు పార్కింగ్ చేసిన కారును తగులబెట్టిన ఘటనపై నగరంపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏటీఅగ్రహారంలో నివసించే కె.అరుణకుమారి ప్రభుత్వ వ్యవసాయ అధికారిగా పనిచేస్తుంది. ఈనెల 27న కారును ఇంటి ముందు పార్కింగ్ చేసి ఇంట్లోకి వెళ్లింది. 28వ తేదీ ఉదయం బయటకు వచ్చి చూసేసరికి కారు తగులబడి ఉంది. సీసీ కెమెరా ఫుటేజీ పరిశీలించగా, ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు కారును తగులబెట్టినట్లు గుర్తించి మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బాలుడు ఆత్మహత్య

గుంటూరు ఈస్ట్: బాలుడు ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన ఘటనపై నగరంపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శాంతినగర్‌కు చెందిన కుమార్‌బాబు కుమారుడు హేమంత్ (14) ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. కొద్ది రోజుల క్రితం హేమంత్‌ను తల్లిదండ్రులు ప్రైవేటు పాఠశాలలో చేర్పించారు. మస్తాపం చెంది మంగళవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో చున్నీతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతదేహాన్ని మార్చురీకి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


ఇరువర్గాల ఘర్షణపై కేసు

గుంటూరు ఈస్ట్: వాటర్ ప్లాంట్ లావాదేవీల నేపథ్యంలో ఇరువురు గొడవపడి పోలీసులకు ఫిర్యాదు చేసుకున్నారు. ఇరువురి ఫిర్యాదులపై పోలీసులు కేసు నమోదు చేశారు. వివరాలు.. కొంగర రాజశేఖర్‌కు ఆలా హాస్పిటల్ వద్ద వాటర్ ప్లాంట్ ఉంది. రాజశేఖర్ వద్ద నందూరి హృదయరాజు పనిచేస్తున్నాడు. రాజశేఖర్ వాటర్‌ప్లాంట్ హృదయరాజుకు అప్పగించి వెళ్లిపోయాడు. కొద్దిరోజుల క్రితం హృదయారాజు వాటర్‌ప్లాంట్‌ను తిరిగి రాజశేఖర్‌కు అప్పగించాడు. లావాదేవీల విషయమై ఇద్దరి మధ్య గొడవ జరిగింది. హృదయరాజు తనను రాజశేఖర్ కులం పేరుతో దూషించాడని పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అదే విధంగా హృదయరాజు కొంత మంది మనుషులతో వచ్చి వాటర్ ప్లాంట్‌లో తనపై దౌర్జన్యం చేశాడని రాజశేఖర్ ఫిర్యాదు చేశాడు. ఇద్దరి ఫిర్యాదులపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

7న క్విజ్, వక్తృత్వ పోటీలు

గుంటూరు ఎడ్యుకేషన్: ఇంటర్మీడియెట్ చదువుతున్న విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు ఫిబ్రవరి 7న క్విజ్, వక్తృత్వ పోటీలు నిర్వహిస్తున్నట్లు హిందూ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.మల్లికార్జునప్రసాద్ పేర్కొన్నారు. హిందూ కళాశాల ఇంటర్మీడియెట్ విభాగ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోటీలకు సంబంధించిన బ్రోచర్‌ను మంగళవారం ఆర్ఐవో జీకే జుబేర్ సాంబశివపేటలోని ఇంటర్‌బోర్డు ప్రాంతీయ కార్యాలయంలో విడుదల చేశారు. వివరాలకు 94402 09826 నంబర్లో సంప్రదించాలని ప్రిన్సిపాల్ కోరారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కేవీఎస్ దుర్గాప్రసాద్, కో–ఆర్డినేటర్ డాక్టర్ కె.కాళిదాసు, ఇంటర్మీడియెట్ విభాగ ఇన్‌చార్జి డాక్టర్ ఏ.మంజుశ్రీ పాల్గొన్నారు.

కీళ్లు కీలకమే..



- చిన్న వయసులోనే నొప్పుల సమస్య
- ముందస్తు జాగ్రత్తలతో చెక్

గుంటూరు మెడికల్: కీళ్ల నొప్పులు సాధారణంగా వయసు పైబడిన వారిలో ఎక్కువగా ఉంటాయి. పంట పొలాల్లో కష్టపడి పనిచేసుకుంటూ వ్యాధులపై ఏ మాత్రం అవగాహన లేని పల్లెటూరిలో ఉండే వారు ఎక్కువగా నొప్పుల గురించి వైద్యుల వద్ద ప్రస్తావిస్తుంటారు. కాని నేడు ఆధునిక జీవనశైలి మారటంతో పల్లె, పట్నం తేడా లేకుండా ప్రతిచోటా కీళ్ల నొప్పుల బాధితులు కనిపిస్తున్నారు. ప్రస్తుతం వయసుతో సంబంధం లేకుండా 40 ఏళ్లకే కీళ్ల నొప్పుల బారిన పడుతున్నారు. అవగాహనతో కొద్దిపాటు జాగ్రత్తలు తీసుకోవటం ద్వారా నొప్పుల బాధల నుంచి బయటపడొచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

బాధితులు అధికమే...

ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం ప్రతి అరుగురిలో ఒకరు కీళ్ల నొప్పులతో బాధపడుతున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. తాగునీటిలో ఫ్లోరైడ్ అధికంగా ఉండటం వలన పల్నాడు జిల్లా ప్రజలు ఎక్కువగా ఆర్థరైటిస్ బారిన పడుతున్నారు. గుంటూరు జీజీహెచ్‌లో ఆర్థోపెడిక్ వైద్య విభాగానికి ప్రతిరోజూ వివిధ సమస్యలతో 300 మంది వస్తున్నారు. వీరిలో సుమారు 160 మంది వరకు ఆర్థరైటిస్ వ్యాధి బాధితులే. ఆడవాళ్లకు 40ఏళ్లలోపే కీళ్ల నొప్పులు వస్తుండగా మగవారికి 60 ఏళ్లకు వస్తున్నాయి. మహిళలు 60శాతం మంది, పురుషులు 40శాత మంది కీళ్ల వ్యాధితో బాధపడుతున్నారు. అటువంటి కీళ్ల బాధల నుంచి విముక్తుల్ని చేసి వృద్ధాప్యంలో మెరుగైన జీవన ప్రమాణాలు అందించేందుకు ఆధునిక వైద్యసేవలు అందుబాటులో ఉన్నాయి.

వీరిలో అరుగుదల....

కీళ్ల అరుగుదల అనేది శరీరంలో ఏ భాగంపైనైనా తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ అరుగుదల కారణంగా ప్రధానంగా మోకీలు, తొంటి, నడుము, మెడ దెబ్బతింటాయి. నొప్పుల బాధ పడేవారి సంఖ్య రాను రానూ పెరుగుతూ వస్తుంది. గతంలో 60 ఏళ్లు పైబడిన వారు వ్యాధి బారిన పడేవారు. ప్రస్తుతం 40 ఏళ్లకే వ్యాధి బారిన పడుతున్నారు. పొగ తాగేవారిలో, స్థూలకాయం ఉన్నవారిలో, 55 సంవత్సరాలు పైబడిన వారిలోనూ, గతంలో కీళ్లకు దగ్గరగా ఫ్రాక్చర్ అయిన వారిలో, కీళ్ల వాతంతో బాధపడేవారిలో, కొన్ని రకాల ఇన్‌ఫెక్షన్స్ వల్ల, మహిళల్లో రుతు క్రమం ఆగిపోయిన వారిలో కీళ్ల అరుగుదల ఉంటుంది.

కొద్ది మందికే ఆపరేషన్ అవసరం...



మోకీలు నొప్పులు అధికంగా ఉంటే తప్పనిసరిగా వైద్యుల పర్యవేక్షణలో అవసరమైన మేరకే మందులువాడాలి. నొప్పుల నివారణ కోసం తక్రమం తప్పకుండా వ్యాయామం చేయటం, ఆహారపు అలవాట్లు, జీవన విధానాన్ని మార్చుకోవటం ద్వారా చాలా వరకు వ్యాధి బారిన పడకుంగా ఉండవచ్చు. వ్యాధి బాధితుల కోసం స్టెమ్‌సెల్స్ థెరపీ, ప్లేట్‌లెట్‌రిచ్‌ప్లాస్మా, మొజైక్ ప్లాస్టీ లాంటి ఆధునిక వైద్య పద్ధతులు అందుబాటులోకి వచ్చాయి. పూర్తిగా అరిగి దినచర్య కష్టతరమై, వంకరపోయిన వారికి మాత్రమే శస్త్రచికిత్స అవసరం. కీళ్ళ నొప్పులతో బాధపడే ప్రతి వంద మందిలో కేవలం ఐదు నుంచి పది శాతం మందికి మాత్రమే ఆపరేషన్ అవసరమవుతుంది.

– డాక్టర్ బూసిరెడ్డి నరేంద్రరెడ్డి, సీనియర్ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్, గుంటూరు

అపోహలు వీడాలి...



కీళ్లనొప్పులు (కీళ్ళఅరుగుదల) నివారించలేరనే అపోహ ప్రజల్లో ఉంది. కీళ్ళవాతం వల్ల వచ్చే నొప్పులు, కీళ్ళవాపుల వల్ల వచ్చే నొప్పులు, కీళ్ళలో చీము చేరటం వల్ల వచ్చేనొప్పులు, విరిగిన ఎముకల వలన కలిగేనొప్పులకు సరైన సమయంలో వైద్యం చేస్తే నివారించవచ్చు. మోకీలు, తుంటి నొప్పితో బాధపడేవారికి ఆపరేషన్ అవసరమా కాదా అనే సందేహం చాలా మందిలో ఉంటుంది. కీళ్లనొప్పుల్లో స్వల్పం, మధ్యస్థం ఉన్నవారికి ఆపరేషన్ అవసరం లేదు. తీవ్ర దశలో ఉన్నవారికి మాత్రమే ఆపరేషన్ అవసరం ఉంటుంది.

– డాక్టర్ పోట్ల శివయ్య, జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్, గుంటూరు

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ...



విద్యార్థులకు ట్యాబ్ అందజేస్తున్న నూరిఫాతిమా

పేదవర్గాల విద్యా, వైద్యాన్ని చేరువ చేసిన ఘనత సీఎం వైఎస్ జగన్‌కు దక్కుతుందని వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త షేక్ నూరిఫాతిమా చెప్పారు. ఈ మేరకు మంగళవారం 14వ డివిజన్‌లోని కావటి శంకరరావు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ వేముల జ్యోతి, శ్రీనివాస్ పాల్గొన్నారు. నగరంలోని బ్రహ్మానందరెడ్డి స్టేడియం రిజర్వాయర్ దగ్గర జరుగుతున్న పైపులైను మరమ్మతుల పనులను ఆమె పరిశీలించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఆబీద్ ఉన్నారు.

సామాజిక న్యాయ మహాశిల్పం సందర్శన యాత్ర



పట్నంబజారు: వైఎస్సార్ సీపీ గుంటూరు క్లస్టర్–2 అధ్యక్షుడు నూనె ఉమామహేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక చుట్టుగుంట నుంచి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విజయవాడలో ఆవిష్కరించిన సామాజిక న్యాయ మహాశిల్పం సందర్శన యాత్ర' ప్రారంభమైంది. జీడీసీసీ బ్యాంక్ చైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు, పార్టీ నేత విడదల గోపి ఐదు బస్సులకు జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కాండ్రకుంట గురవయ్య, అచ్చాల వెంకటరెడ్డి, అందుగుల సంతోష్, పడాల సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

గాంధీజీ బాట అనుసరణీయం



మహాత్మాగాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్న సంస్థ సభ్యులు



గాంధీజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు

లక్ష్మీపురం: మహాత్మాగాంధీజీ ఆశయాలు అనుసరణీయమని అవగాహన సంస్థ కార్యదర్శి కొండాశివ రామిరెడ్డి అన్నారు. స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థ కార్యాలయంలో గాంధీ వర్ధంతి మంగళవారం నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. గాంధేయ వాది రాజన్న మాస్టర్ పాల్గొన్నారు.

గాంధీజీకి ఘన నివాళి

పట్నంబజారు: గాంధీజీ కలలుగన్న గ్రామస్వరాజ్య ఆశయాన్ని ఆచరణలో అమలు చేసి చూపిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతోందని వైఎస్సార్ సీపీ నేతలు చెప్పారు. బృందావన్‌గార్డెన్స్‌లోని ప్రభుత్వ విప్ లేళ్ల అప్పిరెడ్డి కార్యాలయంలో మంగళవారం మహాత్మా గాంధీ వర్ధంతి నిర్వహించారు. టీఎల్వీ వీరాంజనేయులు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, గీతా మందిరం చైర్మన్ వెలుగూరి రత్నప్రసాద్, కార్పొరేటర్లు ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి), షేక్ రోషన్, ఆర్యవైశ్య సంఘం నేతలు దేవరశెట్టి చిన్ని, పబ్బిశెట్టి చిరంజీవి, అన్నదాన సత్రంచైర్మన్ పోకల వసంత్ తదితరులు బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కొరిటిపాటి ప్రేమ్ కుమార్, రెడ్డి కోటేశ్వరరావు, స్టాలిన్, రేజేటి నవీన్, సుబ్బరాజు తదితరులు పాల్గొని గాంధీజీకి ఘనంగా నివాళులర్పించారు.

ఏఎన్‌యూలో..

ఏఎన్‌యూ: మహాత్మా గాంధీ సిద్ధాంతాలు సదా అనుసరణీయమని రెక్టార్ ఆచార్య పి.వరప్రసాద మూర్తి అన్నారు. యూనివర్సిటీ గాంధీ అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం మహాత్మా గాంధీ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమానికి రెక్టార్ ముఖ్య అతిథిగా హాజరై గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ గాంధీ ఆలోచన విధానాన్ని యువత భావితరాలకు అందజేయాలన్నారు. ఆయన జీవితమే ఒక సందేశమని తెలిపారు. గాంధీ అడుగుజాడల్లో నడిచి దేశాభివృద్ధిలో భాగస్వాములుగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, ప్రిన్సిపాల్స్ ఆచార్య సీహెచ్ స్వరూపరాణి, ఆచార్య గంగాధర్ రావు, దూరవిద్యా కేంద్రం డైరెక్టర్ డాక్టర్ బి.నాగరాజు, ఐఏస్సీ డైరెక్టర్ ఆచార్య జి.చెన్నారెడ్డి, అంబేద్కర్ చైర్ విభాగాధిపతి ప్రొఫెసర్ అశోక్ కుమార్, పూలే అధ్యయన కేంద్రం డైరెక్టర్ ప్రొఫెసర్ త్రిమూర్తి రావు, ప్రొఫెసర్ సరస్వతి రాజు అయ్యర్ పాల్గొన్నారు.

వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో మార్పులను అధ్యయనం చేయాలి



మాట్లాడుతున్న తులసి యోగీష్‌చంద్ర, పక్కన ఎస్వీ రమణ, రామచంద్రరాజు, రాధాకృష్ణమూర్తి

గుంటూరు ఎడ్యుకేషన్: మార్కెటింగ్ మేనేజర్లుగా ఎదగాలనే లక్ష్యం ఉన్న విద్యార్థులు వ్యాపార, పారిశ్రామిక రంగాల్లో చోటు చేసుకుంటున్న మార్పులను అధ్యయనం చేయాలని తులసి సీడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ తులసి యోగీష్‌చంద్ర పేర్కొన్నారు. అమరావతి రోడ్డులోని హిందూ మేనేజ్‌మెంట్ కళాశాలలో స్ఫూర్తి–ది ఐక్యూబ్ ఎక్స్‌పోలో భాగంగా మంగళవారం ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను తులసి యోగీష్‌చంద్రతో పాటు ప్రముఖ వైద్యుడు మన్నవ రాధాకృష్ణమూర్తి, రెడ్‌క్రాస్ సంస్థ కార్యదర్శి పి.రామచంద్రరాజు ప్రారంభించారు. యోగీష్‌చంద్ర మాట్లాడుతూ విద్యార్థులు నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్వీ రమణ మాట్లాడుతూ విద్యార్థులను పరిశ్రమల అవసరాలకు ధీటుగా తయారు చేసేందుకు ఏర్పాటు చేసిన ఎక్స్‌పోకు 32కు పైగా స్టాల్స్ ఏర్పాటు చేశామని చెప్పారు. ఈసందర్భంగా వివిధ కళాశాలల నుంచి 700 మంది విద్యార్థులు స్టాల్స్‌ను సందర్శించారని తెలిపారు. త్రిపుల్ ఎక్స్, తులసి సీడ్స్, లలిత గ్రూప్ హాస్పటల్స్, స్టార్ హెల్త్ ఇన్స్యూరెన్స్, జిందాల్ స్టీల్స్, కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా, అపోలో క్లినిక్స్, అనంత ఇనిస్టిట్యూట్ ఆఫ్ హోటల్ మేనేజ్‌మెంట్, నివ భూప హెల్త్ ఇన్స్యూరెన్స్ స్టాల్స్‌ను నిర్వహించి, వారి ఉత్పత్తులను గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో వివిధ పారిశ్రామిక, ఆస్పత్రుల ప్రతినిధులతో పాటు స్ఫూర్తి కన్వీనర్ డాక్టర్ వి.చక్రవర్తి, కో–కన్వీనర్ డి. కల్యాణి, సహాయాచార్యులు సీహెచ్ వైష్ణవి, సీహెచ్ వేదవతి, వి.బాజీబాబు, వి.అభిలాష్, డాక్టర్ గోపి శ్రీనివాసరావు, ఎస్.మణికంత, బి.అనిత పాల్గొన్నారు.

ప్రజలకు అన్ని వసతులు కల్పించడమే లక్ష్యం

నెహ్రూనగర్: గుంటూరు నగర ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించడమే తమ ఏకైక లక్ష్యమని నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు పేర్కొన్నారు. మంగళవారం ఆర్ అగ్రహారం శ్రీ వెంకటేశ్వర స్వామి గుడి వద్ద నుంచి రామనామ క్షేత్రం వరకు నగర పాలక సంస్థ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రోడ్డు విస్తరణ, రోడ్డు నిర్మాణం సెంట్రల్ డివైడర్, సెంట్రల్ లైటింగ్ వంటి పనులలో భాగంగా వెంకటేశ్వర స్వామి దేవస్థానం వెనుక వైపు ఏర్పాటు చేసిన హై మాస్ట్ లైట్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు నిమ్మల వెంకటరమణ, తేలుకుట్ల హనుమాయమ్మ, వైఎస్సార్ సీపీ నాయకులు నాయకులు యోగేశ్వరరావు, కంతేటి శ్యాం శేఖర్, ఖాజా మొహిద్దిన్, టెంట్ హౌస్ బాబు, పల్లపు దుర్గాప్రసాద్, పల్లపు మహేష్,కామిశెట్టి మధు, సోమి కమల్ పాల్గొన్నారు.

సీనియర్ అసిస్టెంట్‌పై చర్యలకు ఆదేశం

గుంటూరు మెడికల్ గుంటూరు డీఎంహెచ్‌ఓ కార్యాలయం ఎస్టాబ్లిష్‌మెంట్ సెక్షన్‌లో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కార్తిక్‌పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్‌ఓ డాక్టర్ కొర్రా విజయలక్ష్మి మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. ఎంపీహెచ్‌ఏ మేల్ కాంట్రాక్టు సిబ్బందిని రెగ్యులర్ చేసే పనుల విషయంలో విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తున్నారని సీనియర్ అసిస్టెంట్‌పై ఆరోపణలు రావడంతో డైరెక్టర్ ఆఫ్ హెల్త్ కార్యాలయం అధికారులు సీనియర్ అసిస్టెంట్‌పై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. సస్పెండ్ చేయడం, లేదా సరెండర్ చేయడం వంటి చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో అతడిపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ఉత్తర్వులు జారీ చేసినట్లు డీఎంహెచ్‌ఓ డాక్టర్ విజయలక్ష్మి తెలిపారు. కాగా కాట్రపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న కార్తిక్ కొన్నేళ్లుగా డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో డెప్యూటేషన్‌పై విధులు నిర్వహిస్తున్నాడు.

ఎన్ఎస్ఎస్ వలంటీర్లను అభినందించిన రిజిస్ట్రార్



ఏఎన్‌యూ: జాతీయ సమైక్యతా శిబిరంలో పాల్గొన్న ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ వలంటీర్లను మంగళవారం రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ అభినందించారు. ఈనెల 5 నుంచి 11వ తేదీ వరకు అరుణాచల్ ప్రదేశ్‌లో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొన్న వలంటీర్లు ఎం.హాజన, బి.ఐశ్వర్య, ఎం.శిరీష, భార్గవి, బి.దేవిక, డి.సంతోష్ కుమార్, సిహెచ్.స్వాతి, ఎం.గణేష్, వలంటీర్ల బృందానికి సారథ్యం వహించిన డాక్టర్ ఎస్కే మహమ్మద్ బాషాను రిజిస్ట్రార్ అభినందించి సర్టిఫికెట్లు అందజేశారు. వర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ డి.రవిశంకర్ రెడ్డి మాట్లాడుతూ సమైక్యతా శిబిరంలో 16 రాష్ట్రాల నుంచి 200 మంది ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారని, ఆంధ్రప్రదేశ్ నుంచి ఏఎన్‌యూ ఎన్ఎస్ఎస్ వలంటీర్లకు బెస్ట్ డిసిప్లేన్ స్టేట్ అవార్డు, పోస్టర్ పెయింటింగ్లో మూడో బహుమతి లభించిందన్నారు.

వ్యక్తిగత సమాచారాన్ని గోప్యంగా ఉంచుకోవాలి



గుంటూరు ఎడ్యుకేషన్: ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో చోటు చేసుకుంటున్న మోసాలు, సైబర్ నేరాల నుంచి రక్షణ పొందేందుకు వ్యక్తిగత సమాచారాన్ని అత్యంత గోప్యంగా ఉంచుకోవాలని ఏఎన్‌యూ ప్రొఫెసర్ ఆర్‌వీఎస్ఎస్ రవికుమార్ పేర్కొన్నారు. మంగళవారం మార్కెట్ సెంటర్లోని హిందూ కళాశాలలో బీఎస్సీ కంప్యూటర్స్, బీకాం కంప్యూటర్స్ విభాగాల ఆధ్వర్యంలో డిగ్రీ నాలుగో సెమిస్టర్ విద్యార్థులకు వర్క్‌షాప్ నిర్వహించారు. సత్యసాయి టెక్నాలజీస్‌కు చెందిన రాఘవేంద్రరావు మాటాడారు. వర్క్‌షాప్‌లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.మల్లికార్జునప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ కేవీఎస్ దుర్గాప్రసాద్, అనుబంధ కోర్సులు డైరెక్టర్ ఉమామహేశ్వరరావు, కంప్యూటర్, కామర్స్ విభాగాధిపతులు శరత్‌కుమార్, శాంతిలత, అధ్యాపకులు సుకన్య, రమ్య, నజీర్ పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ ఆత్మీయ సమావేశం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముస్తఫా

పట్నంబజారు: వైఎస్సార్ సీపీకి సచివాలయాల కన్వీనర్లు, గృహసారథులే అతి పెద్ద బలం, బలగమని తూర్పు ఎమ్మెల్యే షేక్ మొహమ్మద్ ముస్తఫా చెప్పారు. మంగళదాస్‌నగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం సచివాలయ కన్వీనర్ల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ముస్తఫా మాట్లాడుతూ వైఎస్సార్ సీపీకి తొలి నుంచి పార్టీ కార్యకర్తలు ఎంతో బలమన్నారు. ఎత్తిన జెండాను భుజాను పెట్టుకుని ప్రతిపక్షాల దాడులకు బెదరకుండా పోరాటం చేసిన ఘనత వైఎస్సార్ సీపీ కుటుంబ సభ్యుల సొంతమన్నారు. వైఎస్సార్ సీపీ తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త షేక్ నూరిఫాతిమా మాట్లాడుతూ పార్టీకి ప్రతి కార్యకర్త పునాది రాయి లాంటివారని, కష్టపడి పనిచేసే ప్రతి ఒక్కరికి ప్రాధాన్యం ఉంటుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి సీఎంను చేసుకునేందుకు, తూర్పు నియోజకవర్గంలో తనను గెలిపించేందుకు ప్రతి ఒక్కరి కృషి అవసరమని కోరారు. ఫిబ్రవరి 1న వాసవీనగర్ నుంచి ఎన్నికల శంఖారావం మొదలవుతోందని తెలిపారు. భారీ మెజార్టీతో తూర్పు నియోజకవర్గాన్ని గెలిపించుకుని సీఎం జగన్‌కు బహుమతిగా ఇవ్వాలని పిలుపునిచ్చారు.

చెత్త సేకరణ నూరు శాతం చేయాలి

కమిషనర్ కీర్తి చేకూరి



అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్న కమిషనర్ కీర్తి చేకూరి

నెహ్రూనగర్: నగరంలో ఇంటింటి చెత్త సేకరణ నూరు శాతం చేయాలని, పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తప్పవని నగర కమిషనర్ కీర్తి చేకూరి హెచ్చరించారు. నందివెలుగు రోడ్డు ఎల్బీ నగర్, బాలాజీ నగర్, పాత గుంటూరు, బస్టాండ్ రోడ్, నందివెలుగు రోడ్డు తదితర ప్రాంతాల్లో ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మధ్యాహ్నం ప్రాధాన్య క్రమంలో గ్యాంగ్ వర్క్ జరగాలని, కార్మికులు, కార్యదర్శులు, ఇన్‌స్పెక్టర్లు హాజరు నివేదిక ప్రతి రోజు ఇవ్వాలని ఎంహెచ్ఓని ఆదేశించారు. సచివాలయ శానిటేషన్ కార్యదర్శులు కొందరు విధులకు సక్రమంగా హాజరుకావడం లేదని ఫిర్యాదులు అందుతున్నాయని, క్షేత్రస్థాయి పర్యటనలో కార్యదర్శులు అనధికారికంగా విధులకు గైర్హాజరైనట్లు గుర్తిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నందివెలుగు రోడ్ మున్సిపల్ స్కూల్ ఎదురు చెత్త కుప్పలు ఉండడంపై సంబంధిత కార్యదర్శి జి.దాసుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రోజుల్లో సదరు ప్రాంతంలో వ్యర్థాలు వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని చెప్పారు. ఎల్బీనగర్ కల్వర్టు వద్ద అవుట్ ఫాల్ డ్రైన్ వ్యర్థాలతో బ్లాక్ అయి ఉండడంపై సంబంధిత శానిటేషన్ కార్యదర్శి డి.జ్ఞాన రత్నం, ఇన్‌స్పెక్టర్ ఎం.ఐజాక్‌లకు షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఎంహెచ్ఓని ఆదేశించారు. శానిటరీ సూపర్‌వైజర్లు పారిశుద్ధ్య పర్యవేక్షణలో మరింత పిన్ పాయింట్‌గా పరిశీలించాలని కోరారు. ఈ–ఆటోల ద్వారా సేకరించిన వ్యర్థాలను జీటీఎస్(గార్బేజ్ ట్రాన్స్‌పార్మర్ స్టేషన్)లకు తరలించేప్పుడు సమయ పాలన ఉండాలని పేర్కొన్నారు. జీటీఎస్ దగ్గర ఆటోల ట్రిప్పులు నమోదు చేయాలని చెప్పారు. త్వరగా అన్ లోడ్ అయ్యేలా అదనపు సిబ్బంది, కాంపాక్టర్‌లను అందుబాటులో ఉంచాలని ఇంజినీరింగ్ అధికారులను కోరారు. పర్యటనలో ఎంహెచ్‌ఓ(ఎఫ్ఏసీ) మధుసూదన్, శానిటరీ సూపర్‌వైజర్ అయుబ్ ఖాన్ పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాలో అప్రమత్తంగా ఉండాలి

నెహ్రూ నగర్: తాగునీటి సరఫరాలో ప్రజలకు అసౌకర్యం కలిగితే ఉపేక్షించబోమని, ఇంజినీరింగ్ అధికారులు క్షేత్ర స్థాయిలో తాగునీటి సరఫరాను పర్యవేక్షణ చేయాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశించారు. మంగళవారం కమిషనర్ క్యాంప్ కార్యాలయంలో నగరంలో తాగునీటి సరఫరా, పైప్ లైన్ల మరమ్మతులపై ఎస్ఈ, ఇంజినీరింగ్ అధికారులతో కమిషనర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా రిజర్వాయర్ల వారిగా ఇంజినీరింగ్ అధికారులు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసుకోవాలన్నారు. నగరంలో 24/7 తాగునీటి సరఫరా అందించేందుకు రెండు జోన్లను ట్రయిల్ రన్ కోసం ఎంపిక చేయాలని ఎస్ఈని ఆదేశించారు.–ాంత్ పాల్గొన్నారు.

కుష్ఠు వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించాలి



మాట్లాడుతున్న డాక్టర్ విజయలక్ష్మి

గుంటూరు మెడికల్: ప్రజలకు కుష్ఠు వ్యాధిపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కొర్ర విజయలక్ష్మి అన్నారు. స్థానిక శ్రీనివాస్‌రావుతోటలోని అర్బన్ పీహెచ్‌సీలో డీఎంహెచ్‌ఓ కార్యాలయం ఆధ్వర్యంలో కుష్ఠు వ్యాధి నిర్మూలన దినోత్సవం నిర్వహించారు. తొలుత జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. డాక్టర్ కె.విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 30న గాంధీ వర్ధంతి పురస్కరించుకుని స్పర్శ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం 15 రోజుల పాటు జరుగుతుందన్నారు. జనవరి 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు కుష్ఠు వ్యాధిపై ప్రజల్లో అవగాహన కల్పించి వ్యాధిగ్రస్తులపై వివక్షతను పూర్తిగా రూపుమాపటం కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ – క్షయ నివారణ అధికారి డాక్టర్ దాసరి శ్రీనివాసులు మాట్లాడారు. డెమో జయప్రసాద్, జిల్లా న్యూక్లియస్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లక్ష్మా నాయక్ భుక్యా, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ కె.వి. సుబ్బరాజు, డాక్టర్ సోమ్లా నాయక్, డాక్టర్ అఖిల్, డాక్టర్ కొడాలి శ్రీనివాస్, ఒ.మురళీకృష్ణ, డెప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ కృష్ణారెడ్డి, సాంబశివరావు, కోటేశ్వరావు నాయక్, బసవయ్య, డెప్యూటీ డెమో వెంకటేశ్వరరావు, కమ్యూనిటీ ఆర్గనైజర్ జయలక్ష్మి, శాంతకుమారి పాల్గొన్నారు.

కర్రసాము పోటీలకు విద్యార్థుల ఎంపిక

గుంటూరు ఎడ్యుకేషన్: శ్రీపాటిబండ్ల సీతారామయ్య సీబీఎస్ఈ పాఠశాల విద్యార్థినులు జాతీయస్థాయి కర్రసాము పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ పాటిబండ్ల విష్ణువర్ధన్ తెలిపారు. లక్ష్మీపురం మెయిన్‌రోడ్డులోని పాఠశాలలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ స్టేడియంలో ఈనెల 28న నిర్వహించిన 13వ సిలంబం రాష్ట్రస్థాయి చాంపియన్‌షిప్‌లో 8వ తరగతి విద్యార్థిని బి.హర్షవర్ధని, 5వ తరగతి విద్యార్థిని బి.రమ్య డబుల్‌స్టిక్ ఆటలో పాల్గొని స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకున్నారని వివరించారు. యుద్ధ నైపుణ్యం ఉన్న క్రీడలో విద్యార్థినులు శిక్షణ పొందడం ద్వారా తమకు తాము ఆత్మరక్షణ కల్పించుకోవడంతో పాటు ఇతరులకు రక్షణగా నిలవాలని అన్నారు. ఈసందర్భంగా విద్యార్థినులను పాటిబండ్ల విష్ణువర్ధన్‌తో పాటు పాఠశాల డైరెక్టర్ లేళ్ల కృష్ణవేణి, పాలకవర్గ సభ్యుడు గింజుపల్లి వరప్రసాదరావు, హైస్కూల్, ప్రైమరీ ప్రిన్సిపాల్స్ జంపని పద్మజ, కర్లపూడి పార్వతీదేవి పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన



గుంటూరు రూరల్: సైబర్ నేరాలు, డిజిటల్ టెక్నాలజీ మోసాలపై విద్యార్థులు, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కళ్ళం ఇంజినీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం. ఉమాశంకర్‌రెడ్డి హెచ్చరించారు. చౌడవరం గ్రామంలోని కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల సైబర్ నేరాలు ఎక్కువయ్యాయన్నారు. అమాయకులను డిజిటల్ టెక్నాలజీతో నేరగాళ్లు మోసం చేయటం జరుగుతోందన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు ఈ విషయాలు గమనించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు 5 నుంచి 10వ తరగతి విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ఆన్‌లైన్ గేమ్స్‌లో, యాడ్స్ పేరిట జరిగే మోసాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బీఎస్‌బీ రెడ్డి, డాక్టర్ సిరాజుద్దీన్, డాక్టర్ పీఎల్ మాధవరావు తదితరులున్నారు.